# గులాబి గన్నేరు

రచన: కుమారి ఉషారాణి

జీవితము ఎంత విచిత్రమైనది. తను ఆశించినది ఆనాడు పొందలేక పోతానేమోనని ఎంతో వ్యథ చెందింది. కాని... కాని నిజంగా ఎంత మధురమైనది. యీరోజు కలలన్నీ ఫలించి తన ఊహాకి ఒక చక్కని రూపు రేఖలు కల్పించింది. యీరోజు యీరోజు కోసమే ఎన్నాళ్ళగానో ఎదురుచూసింది సరోజా. పి. యు సి. సెకండు క్లాసులో పాసయ్యానని ఆనందించిన తన మనస్సే బి. ఎ.లో చేరలేక పోతానేమోనని బాధ పడింది. దైవ మనుకూలించింది నేను బి. ఎ. లో చేరకల్గాను. కీచు గొంతుకలో కారు సడెన్ బ్రేకు వేయడంతో సరోజా యీలోకములోకివచ్చి పడింది.

కంగారుగా కళ్ళను నాల్గువైపులకు తిప్పింది. నయ్యమే ఎవరు తనవైపు చూడ్డములేదు. కాళ్ళు గడ గడ వణుకుతున్నాయి. ఏమండీ కొంచము చూస్కొని నడవండి అంటూ కారును స్టార్టు చేసాడు డ్రైవరు.

ఛీ...ఛీ ఏమిటి ఈ ఆనందము యీఆలోచన ప్రొద్దుట్నుంచి ఆలోచిస్తున్నా తెగ. వేమిటి అనుకుంటు వెళ్ళి పోతున్నా కారువైపు చూసింది సరోజా. కారు అద్దాల్లోంచి లోపలివ్యక్తులు స్పష్టంగా కనిపిస్తున్నారు. ముందుసీట్లో డ్రైవరు, వెనకసీట్లో ఉన్న స్త్రీ ఒంటిమీద ఉన్న పమిట సీతాకోక చిలకకు మల్లే గాలికి ఎగురుతూ అద్దాలను ఢీకొంటుంది. అమ్మయ్య! అనుకుంది, సరోజా మనుసు. కార్లోకూడా ఎక్కువమంది వ్యక్తులు లేకపోవడముతో.

లంచ్ టైంలో ఒంటరిగా కూర్చొని సైలెంట్ రీడింగు చేస్తున్న సరోజకు, మనిషి అలికిడి తలెత్తి చూసి ఆశ్చర్య చకితురాలైంది.

'సారీ! మీ స్టడీకి డిస్టర్బు కల్గచేసానంది. అవతల కంఠము సుకుమారంగా.' 'పరవాలేదురండీ అంటు తన ప్రక్కనస్థలము చూపించింది సరోజా' 'మీరు నన్ను గుర్తుపట్టారనుకుంటాను నేను యీకాలేజికి ఈ పరిసరాలక్కొత్తదాన్ని' అంది సర్దుకు కూర్చుంటు_

'ఔను మిమ్మల్ని చూసినప్పుడే అనుకున్నాను క్రొత్తగావచ్చారని' అంది పోడిగా సరోజా.

'పొద్దుట మాకారు మీకు రాసుకొని వెళ్ళింది. ఏమన్నా దెబ్బలు'...అంది సంశయంగా.

'అహ లేదు' 'క్షమించండి మా డ్రైవరు కొంచము దుడుకుమనిషి. దానికితోడు డ్రైవింగుకి కాస్త కొత్తవాడు.' 'డ్రైవరుదే అంతా తప్పంటే నేనొప్పుకోనుసుమండి_నా తప్పుకూడ లేకపోలేదు' అంది కొంచసిగ్గుగా సరోజా.

'ఒరోయ్ గులాభి డ్రస్ బాగుంది కదూ, అంతా మేచింగే. లేత గులాభి పంజాబిడ్రస్. గులాభిరంగు రాళ్ళసెట్ నిజంగా ఒంట్లోకలిసి పోయాయిరా ఆ నగలు కాస్తా.' 'ఒకేఫుల్స్ యీ విడగారి డా బుదర్పం బట్టలమీద చూపాలిగాని రోజు కొక గులాభిపువ్వు తెంపి జడలో పెట్టుకోవాలా ఏం?' అన్నాడు రంగధామము నోట్లో ఉన్న మిగిలిన సిగరెట్టును నేలకేసికొడ్తు. గాలివాటుగా వినవచ్చిన ఆ మాటలకు తలెత్తి చుర చుర చూసింది వీణాధరి.

'సరోజా యీరోజు మాయింటికి రావాలి.'

'ఏమిటి సంగతి' అంది నోట్లోంచి పెన్ను కేప్ తీస్తు.

'నువ్వే చెప్పుకోవాలి.' 'నేనా!' 'ఏమై ఉంటుందబ్బా.'

'అబ్బా లేదు డబ్బా లేదు'

---

'డాక్టర్!' అంటూ గట్టిగా అరచి క్రిందతూలి పడబోయి స్థంబాన్ని ఆనుకున్న కృష్ణ మనసు వేయి ముక్కలైపోయింది. 'నా బ్రతుకు' సర్వనాశనమైపోయింది.

కోరుకున్న ప్రేయసికి దూరమై తనదనుకున్న భార్యకు గాకుండ మిగిలిపోయాను.

నేనేం కావాలి?

నాకెందుకీ పరీక్ష?

నేనెవరికి అపకారం చేశాను?

నాపై ఆ దేముడు కెందు కింత క్రోధము?

అంతే!

సర్వ జనాధరణుడు అందరిపై చూపినట్లు నాపై 'తన కిరణాలు ప్రసారింపచేయలేకపోయాడ'నుకుంటూ పిచ్చిగా వీధుల వెంబడి పరుగెత్తసాగాడు.

'అయితే చెప్తానుండు వీణా' అంటు మనిషిని నిలువెల్లా పరికిస్తు బుగ్గమీదున్న పుట్టుమంచను చూసి నిర్ఘాంత పోయింది.

'ఏమిటి సరోజా అలా చూస్తూ ఉండిపోయావు.'

ఒక్కసారి ఉలిక్కిపడింది సరోజా వీణావరిమాటలకి కొంచం తటుపడ్తు 'నీబర్తుడే జౌనా?'

'అబ్బా అమ్మాయిగారు ఇప్పటికి చెప్పుకోగల్గారు' అంది. చేతికున్న గులాభిపోళ్ళ గాజును సవరించుకుంటూ ఇప్పటికైనా చెప్పగల్గినందుకు సంతోషించు. ఓహో నీ ఘనకార్యాన్ని కూడా మెచ్చుకోమంటావు. 'నువ్వు తప్పకుండా రావాలి.'

'నేను రాలేను నువ్వేమి అనుకోకు.'

'నువ్వు రాకపోతే అనుకోవడమే గాకుండా నాకు బోలేడంత బాధగా ఉంటుంది ప్లీజ్ రావా' అంది బాధగా-

'నాకు రావడానికి ఏంలేదు మా నాన్నగారు ఒప్పుకోరు.'

'ఓస్ ఇంతేకదా.' నీ కెందుకు ఆబాధ నేనొచ్చి మీ నాన్నగార్ని ఒప్పించి నిన్ను తీసికెడతాను' అంది వీణ. సోదరి మాట్లకి అదిరిపడింది సరోజా. 'ను...వ్వా' ఒక్కసారి కళ్ళముందు తనబీద జీవితము కళ్ళముందు ప్రత్యక్షమైంది. ఒక కమ్మలింటికి నీ సోదరి కారుమీద దర్జాగా వచ్చి తండ్రిని ఒప్పించవచ్చు కాని తను అందుకు పూర్తిగా వ్యతిరేకంచూసి సహించలేదు. వీళ్ళ గొప్ప దగ్గర తన బీధతనన్నీ కించపరచుకోవడానికి ఇష్టపడదు. అదృష్టం ఉండబట్టి ఇంత చదువు చదవగల్గుతుంది.

'ఒద్దు వీణానువ్వు రావద్దు' అంది ఆవేశాన్ని కప్పిపుచ్చుకుంటు. 'ఏం నేను రావడం నీకిష్టములేదా' అంది. సరోజా ప్రవర్తనకి విస్తుపోతూ. 'నువ్వు రావడము నాకిష్టముండదా నీ కెందుకు శ్రమనిగాది.' యీమాటలు పెదవులనుంచే వచ్చిందని తెలిస్తే వీణాబాధ పడును ఆ క్షణాన్ని.

'అయితే వస్తావా.' 'ఆ వస్తాను అంది తప్పించుకోడానికి.' కావి వీణా అంతటితో వదలక చేతిలో చెయ్యి వేయించుకుని మరీ వెళ్ళింది.

'నువ్వు ఇచ్చినమాట నాకేమి నచ్చలేదమ్మా' అన్నారు రంగనాథం. 'మళ్ళీ ఆరోగంటకంతా ఇంటికి వచ్చేసాను.'

'నువ్వువస్తావమ్మా దానికి కాదునే నంటుంది. అటువంటివాళ్ళతో మనకు స్నేహం'... .....

'మీకు మా స్నేహాన్నిగూర్చి ఎటువంటి అనుమానము పడకండి ఆ అమ్మాయి చాలా మంచిది. డబ్బున్నాదన్నా మాటేగాని ఎటువంటి గర్వములేదు.'

'నువ్వన్నట్టే ఆ అమ్మాయి మంచిదని ఒప్పుకుంటాను. ఎంతవరకు మీ స్నేహమంటే కాలేజి గోడల వరకే.'

తండ్రిమాటలకు విస్తుపోతూ 'అదేంటి నాన్న అలాంటిది పరిచయముగానే మిగిలిపోతుంది గాని స్నేహంగా మారదుకదా.'

'అందుకే అంటున్నాను పెద్దవాణ్ని అనుభవముతో చెప్తున్నా. అది. పరిచయంగానే ఉండిపోతేనే మంచిది. అది స్నేహంగ మారకూడదు. వాళ్ళకి మనకి అంతస్తులో తేడా. ఆ తేడా చూసి మనని మనం కించపరచుకోకూడదు.'

'నాన్నా మనకి ధనలోపం అయితే దాన్ని కప్పిపుచ్చుకోవాలిగాని. ధనవంతులతో స్నేహం ఎందుకు చెయ్యకూడదు.'

'నీ కింకా అంత ఆలోచించే శక్తి లేదు.' 'నాన్న యీ ఒక్కమాట కాదనకండి ఆ అమ్మాయికి నేనిచ్చిన మాటకు విలువ ఇవ్వండి. ఇక మీరు చెప్పినట్టే కాలేజి వరకే స్నేహం చేస్తానంది సరోజా తనమాటని నిలబెట్టుకోవాలన్నా తాపత్రయముతో.

సరోజా మాట కాదనలేక 'సరే' అన్నారు రంగనాథం. సరోజాకు ప్రాణము లేచివచ్చి నట్టనిపించింది ఆయన మాటతో.

వీణాదరి ఇల్లు జందువులతో స్నేహితులతో కళకళలాడుతుంది. 'ఒక్కర్తే కూతురుపైగా లక్షలకి వారసురాలు. అందులకే అంత ఘనంగా చేస్తున్నారు.'

'ఏమిటో నమ్మా ఎంతయితే మాత్రం ప్రతిసంవత్సరము ఇంత ఘనమా ఒక పెళ్ళికయ్యే ఖర్చు,' మెట్లు ఎక్కుతూ మాటలు విన్పించే వైపుతిరిగి చూసింది సరోజా.

అక్కడ కూడిన స్త్రీలు ఆశ్చర్యంగా వింటూంటే చెప్పేస్త్రీ బుగ్గలు నొక్కుకుంటుంది. వాళ్ళముఖ కవళికలలో ఏవ్యాభావము కదలాడుతుంది.

ఏం మనుష్యులో అనుకుంది వాళ్ళను చూసి. సరోజా వాళ్ళపట్టు చీరల గరగరల దగ్గర తననేత చీరము రకతగము కొట్టొచ్చినట్టు కన్పిస్తుంది. వాళ్ళరంగు పెదవుల చిరునవుల దగ్గర తన పెదవుల మోటుతనం స్పష్టమౌతుంది. ఎన్నిగదులు తిరిగినా ఎక్కడా కన్పించదేమి వీణా ఎవర్ని అడుగుదామన్నా బెదురుగా ఉంది. ఒకొక్కరు తమ అందాలకి రంగులు దిద్దుకుంటూ ఒకొక్క సినీమాక్టర్‌ని పోలుతున్నారు. వాళ్ల చేష్టలవలన అందులో ఒక్కరు కూడా పెద్ద తనంగా కన్పించటము లేదు.

బిక్క బిక్కుమంటు ఒక ప్రక్కగా నిలబడింది. ఆ ప్రక్కగా వెళ్తున్న వీణ కన్పించగానే దేవుడు కనిపించినంతగా సంతోషపడిన సరోజముఖము వెలవెల బోయింది. వీణచుట్టు మూగిన బంధువులు స్నేహితులను చూసి.

అంత దూరములో ఉన్న వీణా సోదరితో మాట్లాడలేక పోయినందుకు తనని తాను తిట్టుకుంది. కేకు కట్ చేసిన తర్వాత పార్టీ ఎరంజ్‌మెంటు జరిగింది. ఇప్పటికైనా వీణాదరిని కలిసి ఇంటికి వెళ్ళిపోతే సరిపోతుంది. అనుకుంది, అక్కడ ఉండడము కష్టమనిపించింది.

తనకు దగ్గరలో ఎవరితోనో మాట్లాడుతున్న వీణాదరి సరోజాకు కన్పించింది. ఏమిటి తన వైపు చూసి కూడా తనని గుర్తించినట్టే ఉంటుందేమిటి అయినా హడావిడలో తనని గుర్తించి ఉండి ఉండదు.

'వీణా!' అంది బుజముమీద చనువుగా చెయ్యివేసి తెలియని వ్యక్తిని మాసినట్టు చూసి వారిద్దరితో మాట్లాడుతుంటే తనను తాను నిందించుకుంది తండ్రిమాట వినకుండా వచ్చినందుకు.

వారిద్దరు వెళ్లిన తరువాత వీణకి తెచ్చిన కానుక ఇచ్చింది. వీణ నవ్వుతూ దాన్ని అందుకుని థాంక్స్ అంది.

'ఇదేమిటి చెప్పు అంది.' వీణాదరిని ఊరిస్తు సరోజా, 'వీణా ఇక్కడ ఉన్నావా!' అన్నాడు వస్తాదులా ఉన్న వ్యక్తి.

'ఔనంకులు ఈ అమ్మాయి నా కాలేజిమెంటు... ఈయన మా వేణు మావయ్య' అంటు ఒకరి కొకరికి పరిచయము చేసింది వీణ.

'క్విక్ వేగంగ రావాలి నువ్వు ఇక్కడే ఉంటే ఎలా' అన్నాడు సరోజా వైపు అదోమాదిరిగా చూస్తూ.

తను ఇచ్చేకానుక తీసుకోకుండానే వెళ్ళిపోతుందేమో నన్న తొందరలో పొట్లాం విప్పి అందులో ఉన్న ముద్దోచ్చే రెండు గన్నేరు పువ్వుల గుత్తు తలలో పెట్ట బోయింది.

అంతలోకే వాళ్ళమావయ్య అడేంటి 'ఆ గన్నేరు పువ్వులా! నా కవ్వంటే రోత అటువంటి చెత్తపువ్వుల్ని ఇటువంటి సమయములో తీసుకొచ్చావేమిటి? అంతదూర నుంచి. కావాలంటే మా పెరట్లో కూడా ఉన్నాయి నీకు కావలసిన పువ్వులు కోసుకువెళ్ళు.'

'అమ్మాయి. నాకు తెలియక అడుగుతాను గాని ఇటు చూడు అన్నాడు వీణ జడవైపు చూపిస్తు. ఇన్ని గులాబీలు ఈతల నిండుగా ఉంటే అప్తరాల్ రెండు గన్నేరు పూలా, చాలా హాస్యాస్పదంగా ఉంది నీ చేష్టలు గులాభిదగ్గర గన్నేరు ఎందుకు పనికొస్తుంది చెప్పు.'

క్షమించ మన్నట్టు వీణ సరోజావైపు చూసి వస్తా రేపు కాలేజిలో కలుద్దామంటు వాళ్ళ మావయ్యతో అక్కడనుంచి వెళ్ళిపోయింది. ఆ రెండు గన్నేరుపూలు నేలమీదపడి ఉన్నాయి.

కాలేజిలో ఎవరో అన్న మాట్లు జ్ఞానకానికి వచ్చాయి. వాళ్ళువీణ మనస్సును చదివినట్టు చెప్పారు. తననోట్సులు కావల్సివచ్చి ఇన్నాళ్ళు నటించిందన్న మాట. అయితే ఆ రోజు తనతలలోని గన్నేరుపూలును




♦ తక్కువ ధర
♦ చిరకాల మన్నిక
♦ చక్కని అల్లిక
*
ఇవే ఎవరెడి
బనియన్ల
విశిష్టత,
ఎవరెడి నిట్టింగ్ కంపెని
బి. ఎస్. సుందరం రోడు,
తిరుప్పూరు.

తీసిపెట్టుకుంటు నాకివ్వంటే ఎంతో ఇష్టం సరూ రేపు తేవా అడిగింది. అప్పుడు లేకే పెట్టుకుందాకితనకు ఇష్టము లేకపోతే నేను చూడని ప్రదేశములో పడేసి ఉంటే ఈ రెండుపువ్వుల్ని చూసి బాధపడక పోదును అనుకుని ఒక నిట్టూర్పు విడిచి అక్కడినుంచి భారంగా ఇంటికి వచ్చేసింది.

ఎండా కాలం అవ్వడమువలన అందురు పెరట్లో మంచాలు వేసుకుని పడుకున్నారు. సరోజా మంచంమీద పడుకుని గన్నేరు చెట్టువైపు చూస్తూ 'నాన్న మీ రన్నట్టు' అయింది మధ్యలో ఆపేస్తు.


'ఏమిటమ్మా' అన్నారు అట్నుంచి తిరిగి రంగనాథం. మీరన్నట్టు వీణతో స్నేహం చెయ్యడము నన్ను నేను మోసంచేసుకోడమే.

'కాని ఒక్క విషయము నిండు హృదయములో ఆలోచించండి. ఆ రోజు మీరు చెప్పారు రుజువులతో సాక్ష్యాలతో సహావీణ నా అక్క. నాకన్నా ఒక్క ఐదునిమిషాలే పెద్దదని. కాని విధి మనకు అనుకూలించనందువలన మీరు అప్పు పడ్డా, ధనవంతుడు అతనికి అప్పుతీర్చలేని సమయాన్ని ఆధారంగా తీసుకొని జడిపించి మీ బిడ్డని నా అక్కని తన కూతురుగా చేసుకొని మనకు దూరం అవ్వడమువలన ఆ బెంగతోనే అమ్మకూడా మనల్ని వదలి ఇక్కడే శాశ్వతంగా ఉండిపోయి ఈ విషపూరితమైన ప్రజలమధ్య నరకం అనుభవిస్తు ఉండమని తనుమాత్రం స్వర్గం చేరింది. వీణాధరికి నాకు బుగ్గమీద ఒకే చోట ఒకే పరిమాణములో పుట్టుమచ్చలు ఉన్నాయి. ఇన్నీ మీదగ్గర వినికూడా నా తోడపుట్టుమీద అభిమానాన్ని వదలుకోలేక మిమ్మల్ని దిక్కరించి వెళ్ళినందుకు నాకు గుణపాఠము నేర్పింది. మీ యిద్దరిమధ్యా అంతస్తులను స్పష్టపరచింది అక్క కాదు... కాదు వీణాధరి.'

'కాని నాన్న నాతో బుట్టువుగా ఇటువంటి వాతావరణములో ఈ గన్నేరు చెట్టుక్రింద కాక, మేడల్లో ఎంబాసిడర్ కారులో తిరుగుతూ గులాభిలమధ్య మసులుతుందంటే నాకు ఎంతో సంతోషంగా ఉంది. దేవుడు పదికాలాలపాటు ఆమెని చల్లగా కాపాడాలి.

'గన్నేరు గన్నేరే! గులాభికాదు కాకూడదు! దాని రంగును దూరంనుంచి చూసి అనుకున్నా దగ్గరకివచ్చిన తర్వాతన్నా దాని నిజస్వరూపము తెలియకపోదు' అంది వీణ మామయ్య అన్నమాటలని తలచుకుంటు.

'కాని నాన్నా! ఒక సోదరిగా ఒక స్నేహితురాలిగా నన్ను పలకరిస్తే నే నెప్పుడూ వీణ పిలుపుని అందుకుంటాను. ఏం నాన్న నేనన్నది తప్పా?' అంది అమాయకంగా తండ్రివైపు చూస్తూ. తండ్రి గురకలు విని అయ్యో నాన్న నామాట్లు వినలేదా! మీ ఊహాలకి అందనిది కదూ ఈ సమస్య అంది బాధగా నిట్టూరుస్తూ.



ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు
ఆధారపడునవి ఆరోగ్య అనారోగ్య
పరిస్థితులలో

లోధ్ర

♦

గర్భపోషణకు, సుఖప్రసవమునకు

గర్భరక్షక

♦

వేవిళ్ళకు, మలబద్ధకమునకు ''ద్రాక్షాదీఫల''
రసాయనం

♦

ప్రసవానంతరం బలమునకు క్షీరవృద్ధికి

సౌభాగ్యశొంఠి

♦

68 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధినొందిన ఔషధములు.
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్.
మదరాసు-14

ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ.